కథ

# జీవన సాఫల్యం

డా॥ వి. వాణీప్రసాద్

"అమ్మా! నాన్‌స్టాప్ బామ్మగారు వస్తున్నారే" అని పుస్తకాలు పట్టుకుని మరో రూంలోకి వెళ్లిపోయింది రమ్య. రమ్య మాటలు విన్న వసుమతి కుమారరత్నం రవిబాబు లోవాయిస్‌లో తనకిష్టమైన మ్యూజిక్ వింటున్నవాడల్లా టేప్‌రికార్డర్‌తో సహా మరోగదిలోకి జారుకున్నాడు. రవి చదివేది డాక్టర్ కోర్సయినా సంగీతకళాపిపాసి. దానికి భంగం కలిగితే సహించలేడు. చిన్నవాడు రాజా హోంవర్క్‌లో మునిగిపోయాడు.

పుస్తకంలో నుండి తలెత్తి గుమ్మంవైపు చూసింది వసుమతి. అవును కామాక్షమ్మ పిన్నిగారు పెద్దతనంతో వచ్చిన భారాన్ని మోసుకుంటూ వస్తున్నారు. పచ్చని పాలభాగంమీద ఉదయిస్తున్న సూర్యునిలా కుంకుమబొట్టు, మంచిగంధం రంగు చీర, జాకెట్‌తో మంచి మనసు మూర్తీభవించిన స్త్రీరూపంలా కన్పిస్తున్న ఆమెరాకకు ఒకవైపు ఆనందం, మరోవైపు అలజడి బయలుదేరింది వసుమతికి.

గుమ్మంలో అడుగుపెట్టిన ఆ పెద్దముత్తయిదువును "రండి పిన్నిగారూ!" అంటూ ఆప్యాయంగా ఆహ్వానించింది. "నాలుగురోజులయింది. మీరు రాలేదేమిటి? వంట్లో ఎలా ఉందో అనుకుంటున్నాను. నేనే వద్దామనుకుంటుంటే తెలుసుగా మీకు నాపని సంగతి?" అంది వసుమతి. కొంత నిజాయితీని, మరి కొంత సభ్యతను జోడించి.

"అవునే అమ్మాయ్! ఇదుగో వర్షం చూడు. వచ్చే చినుకు, పోయే చినుకు. ఈ చినుకుల్లో రాలేకనే తల్లీ. కాలు ఆపరేషన్ అయినప్పటినుంచి తడినేలలో నడవాలంటే వెరుస్తున్నాననుకో. ఈ ప్రాణం ఎప్పుడు, ఎలా పోతుందో కాని... అర్థాంతరంగా ఆపేసింది కామాక్షమ్మగారు నిన్ను, పిల్లల్ని చూడాలనే ఉంటుందే ఏం చేయను?" కళ్లల్లో ఆప్యాయతా వర్షాన్ని కురిపిస్తూ అందర్నీ పేరుపేరున అడిగి ప్రశ్నల వర్షం కురిపించింది.

హోంవర్క్ చేసుకుంటున్న చిన్నాడి చేతిలో జంతికల పొట్లం పెట్టి "ఏరా? నాగన్నా? బాగా చదువుకుంటున్నావటగా? క్లాసులో నువ్వే ఫస్టటగా? ఆ, ఎందుకురావులే? మీ అమ్మ పర్యవేక్షణ సామాన్యమైందా?" అని పక్కన చేరి తల నిమిరింది. జంతిక ముక్కను నోట్లో వేసుకుంటూ "ఔను అమ్మమ్మా!" అంటూ ఓ ముక్కను నోట్లో పెట్టబోయాడు రాజా.

"నాకెందుకురా నాన్నా! పళ్ల బలం లేదురా" అంది కామాక్షమ్మగారు వాడి పసిప్రేమకు మురిసిపోతూ.

వసుమతి లోపలికి వెళ్లి ఇడ్లీప్లేట్ తెచ్చి "తీసుకోండి పిన్నిగారూ!" అంటూ ఇచ్చింది. "శనివారమని చేశానం"టూ ఇడ్లీ మీద నెయ్యి వేసింది. ప్లేటందుకుంటూ "ఏమిటో నీ ప్రేమకాని, మా కోడలూ చేస్తుంది. ఇంటికెళ్లి ఎట్లాగూ తింటాను. ఇంతలోనే ఎందుకు? అరగద్దూ. నువ్విస్తున్నావని తీసుకోవడమేగాని" అంది కామాక్షమ్మగారు. "ఇడ్లీ సులభంగానే అరుగుతాయిగా పిన్నిగారూ! ఇప్పుడయిదైంది. మళ్లీ రాత్రి ఏ 8 గంటలకో తిని హాయిగా పడుకోండి" అంది వసుమతి. ఆమె మనసు గ్రహించినదానిలా.



Ranga

వసుమతికి ఆమె ఆంతర్యం తెలుసు. ఒకసారి మాటల్లో మాటగా చెప్పింది కామాక్షమ్మగారు. మాకోడలు ఏవేవో టిఫిన్స్ చేస్తూనే ఉంటుంది. అన్నీ కరకరలు, కిరకిరలు. జంతికలు, కారపూస, చకిలాలు. పిల్లకాయలకవంటే ఇష్టం. నాకేమో సెనగపిండితో చేసిన పదార్థాలు తింటే విరోచనాలు. చకినాలు పంటి కింద నలగవు. పూరీలు మెత్తగానే ఉంటాయి కాని వేడి చేస్తుంది. నూనె పదార్థాలు పనికిరావు. హార్ట్ ప్రాబ్లమ్. రొట్టెలు నమలలేను. నాల్లురోజుల కోసారి ఇడ్లీ చేస్తూనే ఉంటుంది. ఈ లోపల మధ్యాహ్నం ఆకలేసినప్పుడు అటుకులు పాలల్లో వేసుకుని తింటాను" అని. అందుకే సాయంత్రం పిల్లల కోసం టిఫెన్‌గా చేసిన ఇడ్లీని తెచ్చి పెట్టింది వసుమతి.

కామాక్షమ్మగారు వారికి దూరపుబంధువు. వసుమతి భర్త ప్రకాశానికి ఆ ఊరికి ట్రాన్స్‌ఫరయినప్పుడు ప్రకాశం బాబాయి చెప్పాడు. అక్కడ కామాక్షమ్మగారని

మనకు దూరపుబంధువున్నారు. ఆయన రిటైర్డ్ ఇంజనీరు. ఉన్నవాళ్లు. మంచివాళ్లు. బంధుప్రీతి కలవాళ్లు. వెళ్లి కలువు అని. ఆమాట ఆసరా చేసుకుని కామాక్షమ్మగారి అడ్రస్ పట్టుకుని బయలుదేరాడు ప్రకాశం. ఆ ఇల్లు కనుక్కోవటం కష్టమేమీ కాలేదు. ఆ దంపతుల పేర్లు చెప్పగానే ఇల్లెక్కడో చెప్పేశారు అడిగినవారు.

ప్రకాశం ఇల్లు చూడగానే అనుకున్నాడు. బాగా ఉన్నవాళ్లేనని. లోపలికి అడుగుపెట్టి పరిచయం చేసుకున్న తరువాత కామాక్షమ్మగారు చూపించిన ఆత్మీయత చూసి, ఔను! బంధుప్రేమ కలవాళ్లే అనుకున్నాడు. ఇంట్లో సభ్యులందరూ పరిచయం చేసుకుని తనను ఆమెకు వదిలేసి వెళ్లిపోతూ "సారీ! పనుంది" అంటే బిజీ అనుకున్నాడు ప్రకాశం.

"ఇల్లు వెదుక్కుంటూ వచ్చావా నాయనా! ఈకాలంలో ఇంత బంధుప్రేమ కలవాళ్లెవరున్నారు?" అని సంతోషపడుతూ కుటుంబవివరాలు అడిగింది. అన్నీ చెప్తూ, "పిల్లల్ని తీసుకురావాలి. ఇల్లు చూసుకోవాలంటే నాకు బ్యాంకు పని అయ్యేటప్పటికే లేటవుతుంది. మా అటెండర్‌కి, కొలీగ్స్‌కి కూడ చెప్పాను. కొత్త కదా, ఇంకా పరిచయాలెక్కువగా కాలేదు" అన్నాడు ప్రకాశం.

"చూడబ్బాయ్! నీపేరు ప్రకాశం అన్నావు కదూ! ఈ విషయంలో నీవు బెంగపడకు. వారం లోపల నీకు మంచి ఇల్లు చూసిపెట్టే భారం నాది" అని అభయమిచ్చింది కామాక్షమ్మగారు. "వెళ్లొస్తానండి. ట్రైన్‌కు టైమయింది. మిమ్మల్ని, మీ ఆప్యాయతను చూస్తుంటే మాఅమ్మే గుర్తుకు వస్తుంది" అన్నాడు ప్రకాశం మనస్ఫూర్తిగా, ఆమె దగ్గర సెలవు తీసుకుంటూ.

తల్లి కొడుక్కి వీడ్కోలిచ్చినట్లుగా ప్రకాశాన్ని సాగనంపింది కామాక్షమ్మగారు.

మళ్లీ వారం తర్వాత కలిసిన ప్రకాశం 'బ్యాంకు పని ఎక్కువగా ఉండడంవల్ల కలవలేకపోయానని' సంజాయిషీ ఇచ్చుకున్నాడు కామాక్షమ్మగారికి. "ప్రకాశం నీకోసమే ఎదురుచూస్తున్నాను, ఇల్లు సిద్ధంగా ఉంది" అని వాళ్లకు ఫోన్ చేసి ఆ ఇంటికి తీసుకువెళ్లి చూపించింది. అన్ని వసతులతో రోడ్డుకు దగ్గరగా, పొందికగా, అందంగా ఉన్న ఆ ఇంటిని చూశాక తృప్తిగా నిట్టూర్చాడు ప్రకాశం. లైట్స్, ఫ్యాన్స్ ఫిట్‌చేసి, ఫర్నిచర్‌తో సహా ఉందాయిల్లు. పూలచెట్లు, సాయంత్రాలు కుర్చీలు వేసుకుని కూర్చోవడానికి అనుకూలంగా ఉన్న లాన్ చూడగానే ప్రకాశం మనసు ప్రశాంతంగా మారిపోయింది ఆహ్లాదభావంతో. ఇంటివాళ్లు మంచివాళ్లట. కాని వాళ్లు ఇక్కడ ఉండరట. అద్దె కూడ నెలనెలా బ్యాంకులో జమ చేయటమేనని మధ్యవర్తి చెప్పాడు.

అంతేకాదు పాలవాడిని, పనిమనిషిని, చాకలిని కూడా మాట్లాడేసి ఉంచింది కామాక్షమ్మగారు. "ప్రకాశం! పిల్లల్ని తీసుకొచ్చాక ఒకసారి తీసుకురా." అని అంటుంటే ఆప్రేమ, ఆప్యాయతలకు తీసుకున్న బాధ్యతకు అభిమానంతో గౌరవంతో గుండె నిండిపోయింది ప్రకాశానికి. చటుక్కున వంగి పాదాలకు నమస్కరించాడు.

"అదేమిటి ప్రకాశం? నన్ను మీ అమ్మతో పోల్చుకున్నప్పుడే నీవు కొడుకువైపోయావు?" అని కామాక్షమ్మగారంటే పేగు బంధం కాని మనోబంధం పెనవేసుకుంది ప్రకాశం మనసుకి.

ఈ విషయన్నంతా పిల్లలముందే వసుమతితో చెప్పాడు ప్రకాశం. ఎంతో ఆనందంతో, మరెంతో కృతజ్ఞతతో అభిమానం ముప్పిరిగొనగా. నీకు పెద్దదిక్కు దొరికింది అన్నాడు వసుమతితో. నీకు నాన్నమ్మ దొరికిందర్రా అన్నాడు పిల్లలతో. ఆమెను చూడకపోయినా ఆమె పట్ల ఓ పిక్చర్‌ను ప్రతిష్టించుకున్నారందరూ.

పిల్లల్ని తీసుకుని కామాక్షమ్మగారింటికి వెళ్లాడు ప్రకాశం. రెండు, మూడు గంటలపాటు కాలక్షేపం చేసి ఆమెకానందం కల్గించారు. కామాక్షమ్మగారితోపాటు ఇంజనీరుగారు, కొడుకులు, కోడళ్లు అందరూ మర్యాదగానూ, ఆత్మీయంగాను ప్రవర్తించి కుంటుబం అంటే, బంధువులంటే ఇలా ఉండాలి అనిపించారు ప్రకాశం కుటుంబానికి.

వచ్చేముందు వసుమతి కామాక్షమ్మగారితో "మీకాయన అబ్బాయి అయితే అయ్యారు కాని నేను మాత్రం కోడల్ని కాను" అంది నవ్వుతూ. అట్లాగే లేవే అమ్మాయ్, నీవు నాకింకో కూతురివి. ప్రకాశం వరస ప్రకాశానిదే, నీ వరస నీదే. సరేనా?". 'ఎవరికి వారే, యమునా తీరే' అని పాటనందుకుంటే ఆ వయసులో కూడ ఆమె చలాకీతనానికి ఆశ్చర్యపోయింది వసుమతి. అప్పట్నుంచే పిన్నిగారూ అనటం ప్రారంభించింది. నవ్వుకుంటూ వీడ్కోలు తీసుకున్నారు. వెన్నెల్లో విహరించి వచ్చినట్లుగా అనిపించింది వారందరికి. అప్పటినుండి ఆమె ఆత్మీయతను పంచుకోవడానికి వెళ్తుంటారు ప్రకాశం దంపతులు. ఆమె కూడ తరుచూ వస్తూనే ఉంటుంది.

కాని, ఆమె వచ్చినప్పుడల్లా మూడునాల్గంటలకి తక్కువ కాకుండా ఏదో లోకాభిరామాయణం మాట్లాడుతూనే ఉండేది. తన పుట్టింటి కుటుంబం, మారుటి తల్లి పెట్టిన కష్టాలు, పెండ్లి, భర్త ఆ కుటుంబ సభ్యులు, వారి ప్రవర్తన, చుట్టాలు, పక్కాలు వారి తత్వాలు, ఎవరు ఎంత కష్టపడుతూ జీవితాన్ని నడుపుతున్నదీ, ఎవరిది అన్యాయార్జితం ఇలా ఒకటేమిటి కుటుంబం నుండి మొదలుపెడితే




అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పటం లేదట రంగీలీ గర్ల్ ఊర్మిళామాతోండ్కర్. ఇటీవల ఊర్మిళ, రామ్‌గోపాల్‌వర్మ శిబిరంలో కాకుండా ఇతరదర్శకుల చిత్రాల్లో పని చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. తన ప్రయివేటు సంగతులను అందరికీ చెప్పుకునేందుకు అస్సలిష్టపడని ఊర్మీ బేబీ ఇంటికి, అప్పుడప్పుడు ఒక బిఎండబ్ల్యు కారొచ్చి పోవటం కొందరు ఆసక్తిపరులు గమనించారట. ఆ కారు యజమాని ముంబయిలోని ఒకానొక ప్రముఖవర్తకుడట. అవీ ఇవీ కావు అతనమ్మేవి, అచ్చంగా బంగారు నగలే! ఆ శాల్తీ ఊర్మిళకు ఎంత వీరాభిమాని అయ్యాడూ అంటే, జనం లేనప్పుడొచ్చి ఊర్మిళను చూసిపోతుంటాట్ట. అంతే కాదు, ఊర్మిళ సెట్ల మీదుండగా చూడాలనిపిస్తే. ఆమె డ్రెస్ డిజైనర్ మనీశ్‌మల్హోత్రాను కలుసుకుంటాట్ట. దూరం నుంచే చూసి పరమానందపడి తిరిగెళ్లిపోతుంటాట్ట. ఈ మధ్యకాలంలోనే అతనికి, తనకు ఊర్మిళ పట్ల వున్నది కేవలం అభిమానమే కాదనీ, అది మరో రూపం ధరించిందనీ అర్థం చేసుకున్నట్టున్నాడు, ఆమె కడగంటి చూపు కోసం ఎంతో ఇదిగా నిరీక్షిస్తున్నాట్ట. మరి మన సుందరాంగి ఏమైనా ప్రతిస్పందించిందా... అంటే, ఆమె తన మిత్రబృందంతో పాటు అతని నగల దుకాణాన్ని విజిట్ చేస్తున్నదట, ఒంటరిగా కాకుండా. మరింకో అడుగు ముందుకేస్తుందా? అంటే, ఏమో ఎలా తెలుస్తుంది?


ఎన్.

జాతీయ అంతర్జాతీయ సమస్యల వరకు అన్నీ చర్చిస్తుంది. ఇది కంప్యూటర్ యుగమే వసుమతీ! యంత్రాల యుగం. మనుషులు కూడ యంత్రాలుగా మారిపోతున్నారు. ఓ ప్రేమలా? అభిమానాలా? అని ముగిస్తుంది.

కాని, తన అతిధోరణి వల్ల ఎదుటివాళ్లు సమయం వృథా అవుతున్నదేమో, వాళ్ల పనులకు ఇబ్బంది కల్గుతున్నదేమో అనే ఆలోచనలు మధ్యమధ్యలో వస్తునే ఉంటాయి. కాని తృప్తిగా మాట్లాడితేనే కాని ఆమె మనసుకు హాయిగా ఉండదు. మధ్యలో అంటూనే ఉంటుంది. "అమ్మాయ్! పనయిపోయిందా? ఏదో, నా మాటలు ఎప్పటికీ ఉండేవేలే. అందరితోనూ ఇంత హాయిగా మాట్లాడతానటే?" అంటుంది.

మొదట్లో ఆమె పట్ల అభిమానంతో ఓపిగ్గా శ్రద్ధగా వినేది వసుమతి. పిల్లలెప్పుడో జారుకునేవారు. ప్రకాశం కొంచెంసేపు కూర్చుని "అలిసిపోయానమ్మా!" అని ఆవలించగానే "కాదు, పాపం, బిడ్డ బ్యాంకు పనంటే మాటలా? లెక్కల్లో మునగానాం, తేలానాం" అని సమర్థిస్తూ, "పడుకో నాయనా" అని పర్మిషన్ ఇచ్చేస్తుంది. ప్రకాశం రెస్ట్ తీసుకోవడానికి బెడ్‌రూంకి వెళ్లిపోతాడు. ఇక మిగిలింది తను. సభ్యతకు, సంస్కారాన్ని జారనీయకుండా పనులు చేసుకుంటు, వింటూనే మాట్లాడడం అలవాటు చేసుకుంది వసుమతి. కాని అలా చేయలేని పన్లు కొన్ని ఉంటాయి.

లెక్చరర్ అవటంవల్ల మరురోజు తీసుకోవాల్సిన క్లాసులకు ప్రిపేరవడం, లేదా నోట్సు రాయడం, పేపర్లు దిద్దటం వంటి పనులు తనకు తప్పవు. మధ్యలో రమ్య చేస్తున్న ఎమ్.ఫిల్ డిసర్టేషన్‌కు సహకరించడం. తనూ ఉదయం నుండి పనిచేసి అలిసిపోతూనే ఉంటుంది. ఉద్యోగధర్మం, కుటుంబధర్మం రెంటినీ సవ్యసాచిలా నిర్వహిస్తూనే ఉంటుంది. ఆమె వాగ్ధోరణి కొంత ఇబ్బంది అన్పించినా సహనాన్ని అలవాటు చేసుకుంది వసుమతి. మధ్యలో చిన్నవాడు "అమ్మా! ఈ ప్రాబ్లం రావటం లేదని" వస్తే అది వాడికి అర్థం అయ్యేలా చెప్పి చెయ్యిస్తుంటే "ఏం చదువులో వసుమతీ! పిల్లలేమో ఇంత. పుస్తకాల బరువేమో వామనమూర్తిలా పెరిగిపోతున్నది" అని విమర్శతో ప్రారంభించి పాతకాలపు చదువులను ఈ కాలపు చదువులతో పోలుస్తూ అరగంటసేపు వాయిస్తుంది. టి.వి. ఆన్ చేస్తే ఏం సీరియల్స్, దిక్కుమాలిన సీరియల్స్. ఈ టి.వి. వల్ల మనిషికి మనిషికి మధ్య సంబంధాలు లేకుండా పోతున్నాయనుకో. ఆ మధ్య గుంటూరు వెళ్లానా? ఏం లాభం? ఒక మాటా మంతా? ఇంటిల్లిపాదీ సీరియల్స్ చూస్తూ కూర్చున్నారు. ఇక మాట్లాడేదేముంది? ఇంకో రెండు రోజులుందామనుకున్న దాన్ని పెట్టిబేడా సర్దేసుకున్నాను. ఇలా మాటలతో, విసుర్లతో ఎప్పటికో కాని ఇంటికి బయలుదేరదు. "భోజనం చేసి వెళ్లండి" అంటే నా తిండి వేరేనేగదే? ఆ గోధుమరవ్వ తిండే నాకు ప్రాప్తం. ఇంట్లో అది నాకోసం ఎదురు చూస్తుంటుంది." అని అడుగులు సాగిస్తుంది.



## అబ్బే, నాకలవాటే!

అంటూంది అంతరామాలి. ఈవిడ రామ్‌గోపాల్‌వర్మ గారి లేటెస్ట్ పెట్. 'రోడ్' చిత్రం తరువాత రామూజీ, అంతరతో కలిసి తరచూ ముంబయిలోని ఒకానొక చైనీస్ రెస్టారెంటులో డిన్నర్ తీసుకుంటూ కనిపిస్తున్నాట్ట జనానికి. మరి జనం ఊరుకుంటారా? ఇక్కడెందుకున్నారనో, మరోటో అడిగేశార్ట. దానికి రామూజీ, "అబ్బే, నేనిలా వచ్చాను. ఈవిడిక్కడ అనుకోకుండా కలిసింది. ఏదో కలిశాం గదాని కలిసి కూర్చున్నామంతే, మరేం లేదు" అన్నాట్ట. అంతర కూడా "నాకీ రెస్టారెంట్‌లో భోజనం చెయ్యటం చాలా ఇష్టం. అనుకున్నప్పుడల్లా ఇక్కడి కొచ్చేస్తుంటాను" అందట హాయిగా నవ్వుతూ. రావటం మాత్రం బాగా హాట్‌గా డ్రెస్ చేసుకున మరీ వస్తుంది. ఆ రెస్టారెంటుకు రావటాని క్కారణం, తనకు అక్కడ ఏర్పడిన అభిమానులే నంటూంది అంతర. అసలైన అభిమాని రామూజీ వుండగా, ఇంకా ఎవరో ఎందుకూ, మనకు పూలగుత్తు లివ్వటాని క్కాకపోతే?

ఎస్.

ఉస్సురంటూ, వాకిలిదాకా పంపించి వస్తుంది వసుమతి. కానీ, చీకట్లో పాపం అన్పించి 'తోడు పంపించమంటారా?' అని అడిగితే 'నాకెందుకే తోడు? అలవాటయిన దారేనాయే. నాకా భగవంతుడి తోడు చాల్లే పిచ్చిదానా' అని వేదాంతాన్ని ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తుంది.

"రేడియో అమ్మమ్మ వెళ్లిందా?" అని రవి, "నాన్‌స్టాప్ వెళ్లిందా?" అని రమ్య అనటం విని పెద్దవాళ్లను గౌరవించడం నేర్చుకోమని కోప్పడ్డాడు ప్రకాశం.

తన ఇబ్బంది గురించి చెప్తే "నిజమే వసుమతీ! కాని, ఆమె ఆరాటం, ఆత్మీయత, మనకెక్కడ దొరుకుతాయి చెప్పు? ఆరోజున మనకెంత అండగా ఉందామె. ఏదో పెద్దతనం, అమ్మయితే ఈవిధంగా ఆలోచించేవాళ్లమా?" అని సెంటిమెంట్‌తో నోరు మూయించేవాడు ప్రకాశం. వసుమతి నిట్టూర్చేది.

కామాక్షమ్మగారి భర్త ఇంజనీరు. రిటైర్ అయినా ఆయన కోసం ఎంతోమంది ఇప్పటికీ ఇంటికి వస్తూనే ఉంటారు. ప్లాన్స్ కోసమో, పాతఇంటిని మార్పు చేసే సలహాల కోసమో వచ్చేవారితో ఆయన ఎప్పుడూ బిజీగానే ఉంటారు. ఫీజుల పట్టింపు లేదు. తాను చిన్నతనంలో లేమితో బాధపడ్డారు. కాబట్టి బిడ్డలకు తరగని ఆస్తిని సంపాదించి పెట్టారు. మంచితనం, ఓపిక ఉండటం వల్ల వృత్తిని వదిలిపెట్టలేదు.

పెద్దకొడుకు, కోడలు ఇద్దరు డాక్టర్స్. రెండో కొడుకు సి.ఏ. చేశాడు. కోడలు అతనికి సహాయంగా ఆఫీసుపని చూసుకుంటుంది. ఉదయం ఎంతో బిజీగా ఉండే ఆ ఇల్లు 10గంటలకు నిశ్శబ్దంగా మారిపోతుంది. పెద్దకొడుకు, కోడలు హాస్పటల్‌కు వెళ్లిపోతే చిన్నకొడుకు, కోడలు మేడమీద గల ఆఫీసులోకి వెళ్లిపోతారు. ఇక కామాక్షమ్మగారికి టి.వి.యే కాలక్షేపం. ఇంజనీరుగారికి, చిన్నకొడుకుకు వచ్చే ఫోన్‌కాల్స్‌నన్నిటిని రిసీవ్ చేసుకుంటుంది. చిన్నకొడుకు కాల్స్‌ను ఆఫీసులోకి పంపిస్తుంటుంది. ఒకసారి ఆమె ఫోన్‌లో మాట్లాడుతుంటే విన్నది వసుమతి. "ఎస్, మిసెస్ రంగానాథం స్పీకింగ్" అంటుంటే ఆశ్చర్యపోయి నవ్వుకుంది వసుమతి కామాక్షమ్మగారి హుషారుతనానికి. ఆమాటే అంటే కాలం మారిందే కూతురా. ఇంగ్లీషులోనే మాట్లాడితేనే విలువ. ఇది మన తెలుగు వాళ్లకు పట్టిన ఇంగిలిపీషు జాడ్యమే. తమిళులు చూడు వాళ్ల భాషనెంతగా గౌరవిస్తారో? ఎంత పెద్దహోదాలో ఉన్నాసరే ఎదుటివాడికి తమిళం

వస్తుందంటే చాలు మాతృభాషను వదలడు. మనమూ ఉన్నాం. అమ్మ రొమ్మును గుద్దే మంతానం. నేను మీ బాబాయిగారు తీర్థయాత్రల పేరుతో అటువైపు వెళ్లామా? అప్పుడు చూడు మా అవస్థ. అంతా తమిళమే. మీ బాబాయిగారు ఇంగ్లీషులో కాన్వర్‌సేషన్ చేశారనుకో అని కామాక్షమ్మగారు వాస్తవాన్ని జోడిస్తూ వ్యంగ్యబాణాలు విడుస్తూ హుషారుగా మాట్లాడుతుంటే నవ్వాపుకోలేకపోయింది వసుమతి.

ఆమె కుటుంబంలోని వాళ్లకు మనసు విప్పి ఆమెతో తీరిగ్గా మాట్లాడే టైమెక్కడుంటుంది? అందుకే ఒక్కోసారి మా పెద్దాడితో నాకపాయింట్‌మెంటుండదే వసుమతీ! ఈ శరీరాన్ని తీసుకెళ్లి వాడి ముందు పడెయ్యాలి అంటుంది.

ఎవరైనా ఇంటికొస్తే, మగ-ఆడ తేడా లేకుండా వాళ్లతో మాట్లాడటం ప్రారంభిస్తుంది. పరామర్శతో ప్రారంభించి ఎక్కడికో వెళ్లిపోతుంటుంది. ఆప్యాయతను రంగరించి ఆమె మాట్లాడేతీరు, ఆకర్షణవల్ల వినేవారికి విసుగనిపించదు. ఆమె అంటే అందరికీ అభిమానమే. గౌరవం కూడా కాబట్టి ఓపిగ్గా వింటూ ఆమెకు సంతోషం కల్గిస్తుంటారు. ఏదో ఒక సమయంలో మాటసాయమో, ధన సాయమో పొందనివారు లేకపోవడం కూడా ఒక కారణం.


ఇంజనీరుగారితో పనుండి వచ్చినవారు ఆయనతో కలిసేవరకు ఆమె చెప్పే కబుర్లు వింటూ ఆ వాగ్ధోరణికి ఎప్పుడు ఆనకట్ట పడుతుందా అని కుర్చీలోనే అవస్థలు పడుతుంటారు. తెలిసినవాళ్లకు దొడ్లో కాసిన కూరో, కాయో పనిమనిషితో పంపిస్తూ రమ్మన్నానని చెప్పు అంటుంది. వాళ్లు మొహమాటమూ, అభిమానమూ అడ్డురాగా వచ్చి కాస్సేపుండి మాట్లాడి వెళ్ళిపోదామనుకుని లేవబోవటాన్ని ముందుగానే గ్రహించి "వెళ్దువుగానిలే ఆగు" అని ఆపేసి సంభాషణ కొనసాగిస్తుంది. అటువంటప్పుడు ఎదుటి వాళ్ల మనసు పసిగట్టి మాట్లాడం ఆమెలోని వాక్చక్యం. వెళ్లిపోయేటప్పుడు "నీకోసమే తీసుకున్నాను, నచ్చిందా?" అంటూ ఏదో ఒకటి చేతిలో పెట్టి మరీ పంపిస్తుంది.

ఆమె ఆ వాగ్ధోరణి వసుమతిలాంటి ఉద్యోగులకు ఇబ్బంది. అలాఅని ఆమెతో మెల్లిగా అనవసరపు ఉపన్యాసాలు వినలేక బాధపడుతుంటుంది వసుమతి. ఆమె మనస్సు నొచ్చుకోకుండా, దూరం చేసుకోకుండా ఆ

## తరతరాల స్నేహం

'ఇందిర' పేరిట బాలీవుడ్ వారు తీస్తున్న సరికొత్త చిత్రానికి మునుపు అనుకున్నట్లు విదేశీ అటెన్‌బరో దర్శకుడు కాదు, ముంబయికి చెందిన ఎస్. చంద్ర. ఇందులో హీరోయిన్ పాత్రకు ముందు టబ్బూను అడిగితే, ఎందుకనో, చెయ్యనన్నదట. కారణాలు మాత్రం తెలియజెయ్యలేదు. చివరికి 'మాన్య', అదేనండీ, ఆ ముద్దు పేరున్న మనీషాకోయిరాలాను ఎంపిక చేసుకున్నారు. విదేశాల్లో టూర్లు చేస్తున్న మాన్య, ఈ సంగతి తెలియగానే, ఎగిరి గంతేసి మరీ ఒప్పుకుందిట. అన్నట్టు మాన్య తాతగారైన బి.పి. కోయిరాలా, నేపాల్‌కు ప్రధానమంత్రిగా వున్నప్పుడు, మన అప్పటి ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూకు మంచి మిత్రులట! మరందుకే ఒప్పుకుందా?'

ఎస్.



వాగ్ధోరణికి ఎలా ఆనకట్టవేయాలి? ఎలా? ఉపాయం తోచక తబ్బిబ్బు పడిపోయింది వసుమతి. అఖరికి 'హమ్మయ్య' అనుకుని నిట్టూర్చింది.

000

"వసుమతీ! అమ్మాయ్" అని పిలుస్తూ వస్తున్న కామాక్షమ్మగారిని "రండి పిన్నిగారూ!" అంటూ ఆహ్వానించింది వసుమతి ఎప్పటి ఆప్యాయతో. "ఏమిటి రాస్తున్నావు కథా? నోట్సా?"అని ప్రశ్నించింది కుతూహలంగా. వసుమతి కథలు రాసే సంగతి కామాక్షమ్మగారికి తెలుసు. అప్పుడప్పుడు వసుమతి రాసిన కథలు చదివి కథ గురించి, పాత్రల గురించి చర్చిస్తుంటుంది కూడా.

"కథే, పిన్నిగారూ?" అంది పేపర్స్ సవరించి పెట్టుకుంటూ.

"అయిపోయిందా?" కుతూహలంగా ప్రశ్నించింది కామాక్షమ్మగారు.

"కథ అయిపోయింది! ముగింపే తోచడం లేదు" సాలోచనగా అంది వసుమతి. "అంతే కదా! ముగింపు నువ్వు రాసుకో. కథ పేపర్లు నాకిచ్చెయ్యి వెళ్లేటప్పుడు" అందామె.

ఎప్పటిలాగే లోకాభిరామాయణంతో రెండు, మూడు గంటలపాటు కథలు, సన్నివేశాల గురించి తను చదివిన కథాసాహిత్యాన్నంతా వల్లెవేసింది కామాక్షమ్మగారు. ఓపిగ్గా విన్నాక అంది వసుమతి "పిన్నిగారూ! మీరింత బాగా విశ్లేషించగలరు కదా! మీఅనుభవాలు, ఆలోచనలు, మీ అనుభూతులు అన్నీ కథలుగా మలిచి రాయకూడదా?" అని.

"నీవెంత పిచ్చిదానివే వసుమతీ! అలా రాయగల్గడం పూర్వజన్మ సంచితమే. అదొక వరం. అంతే. చదువుకున్న వాళ్లందరూ కథలు రాయగలుగుతున్నారా? విమర్శించే వారంతా మంచి విమర్శకులవుతున్నారా? అట్లా రాయగల్గితే ఇంటికో రచయిత తయారై కుటీర పరిశ్రమ కాకపోయేదటే? నువ్వేమన్నా అనుకో, ఈపాటి తెలివి ఆనాడే ఉంటే చక్కగా చదువుకుని ఉద్యోగం చేసేదాన్ని కాదూ? మా ఆడపిల్లల్ని చదువుకోమని ఎంత ప్రోత్సహించానో తెలుసుకోవాలంటే మా పిల్లల్ని కదిపి చూడు. కథలు చెప్తారు. ఒక్కవనికి కూడా పిలిచేదాన్ని కాదనుకో చదువుకునేప్పుడు. మగపిల్లలతో సమానంగా అన్నీ అమర్చేదాన్ని.

వసుమతీ! ఆ కథలూ అదీ నేనేం రాస్తాను కాని, నేను చెప్పే కబుర్లలో నీకు నచ్చింది, నచ్చింది కథలుగా మలుచుకో. నువ్వు రాస్తుండాలి. నేనిలా పట్టుకెళ్తుండాలి" అని కథ పేపర్లు పట్టుకుని వెళ్లిపోయింది కామాక్షమ్మగారు.

వసుమతికి తప్పుచేశానేమోననే భావం కల్గటం ప్రారంభమైంది. ఆమె రాక కోసం ఆతృతతో ఎదురు చూడసాగింది. నాల్గురోజుల తర్వాత కథ పేపర్లు ఇచ్చేస్తూ "ముగింపు

రాశావటే" అని అడిగింది కామాక్షమ్మగారు.

"లేదు, పిన్నిగారు! తోచటంలేదు" అంది వసుమతి కావాలనే కాఫీ కప్పు అందిస్తూ "ఈ కథకు ముగింపు చెప్పే ఛాన్స్ నాకివ్వరాదూ" అంది బ్రతిమాలుతున్నట్లుగా నవ్వుతూ. ఇంకొంచెంసేపు మామూలుగానే మాట్లాడి వెళ్లిపోయింది. పిన్నిగారు చెప్పే ముగింపేమిటా? అని ఆలోచనలో పడింది వసుమతి.

నాలుగురోజులకోసారి వచ్చే కామాక్షమ్మగారు ఇన్ని రోజులైనా రాకపోతే ఏమిటి? ఎందుకు రాలేదు? ఆమె కథనే వ్రాసి ముగింపుకు కూడా ఆమెకే ఇచ్చినందుకు బాధ కల్గిందా? ఊరెళ్లారా? వెళ్లేటట్టయితే చెప్తారే? వంట్లో బాగాలేదా? వెళ్లి చూసొద్దామా? అనుకుంటుండగానే వచ్చింది కామాక్షమ్మగారు.

'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుంది వసుమతి. "ఏమిటి పిన్నిగారూ! అయిపు లేరు? వంట్లో బాగాలేదా? లేక ఊరెళ్లారా? అని ఆందోళన పడుతున్నాం నేను, మీ అబ్బాయిగారు."

"ఏం? కథ పట్టుకుని ఏ పత్రికాఫీసుకో ఉడాయించాననుకున్నావా? ఏం? నా వంటికేమయింది. పిడుగులా ఉంది. రాత్రింబవళ్లు ఆ సీరియల్, యీ సీరియల్, సినిమాలు చూసి చూసి విసుగెత్తింది. కాలక్షేపం చేసే బదులు నలుగురికి ఉపయోగపడే పనేదైనా చేస్తే బాపుంటుంది కదా! అన్పించింది. నాల్గు కుట్టుమిషన్లు తెప్పించాను. ఇబ్బందుల్లో ఉన్న నాకు తెలిసిన నలుగురికి వచ్చి కుట్టుకోమన్నాను. ఏనాడో వదిలేసిన కటింగ్ గుర్తు చేసుకుని వాళ్లకి చెప్పి కుట్టిస్తున్నాను. వాళ్ల స్వంతానికి కొంతవని చేసుకుని ఏదో ఒక ఐటమ్ నాకు కుట్టివ్వాలి.

అటువంటివన్నీ జమచేసి అనాథాశ్రమం పిల్లలకి ఇచ్చివస్తున్నాం. నేను లక్ష్మీదేవమ్మ. లక్ష్మీదేవి ఎవరో నీకు తెలియదు కదూ! ఆమె కూడ నా వయసు, నా వంటావిడే. సాయంత్రం పూట భజన కెళ్తున్నాం. భక్తీ, ముక్తీను. కాలమే తెలియడం లేదనుకో. ఆలస్యంగా ఇంటికి చేరుతుంటే మీ బాబాయిగారు అడిగారు ఎక్కడికెళ్తున్నావని? చెప్తే 'ఊఁ' అనేసి ఊరుకున్నారు. అంతేనే అమ్మాయి ఎవరి బిజీ వారిది. మరి నేనూ బిజీగా ఉండాలనే ఈ మార్గాన్నెన్నుకున్నాను. అయ్యో, భజన మొదలయి ఉంటుందే, ఇవ్వాళ ప్రసాదం కూడా నాదేనని చెప్పాను" అని హడావిడి పడుతూ బయలుదేరింది కామాక్షమ్మగారు. ఆశ్చర్యపోయింది వసుమతి.

అప్పుడప్పుడొస్తున్నా, ఎదుటివారి కాలాన్ని అనవసరంగా తినకుండా, ఒకరోజు అనాథాశ్రమానికని, ఒకరోజు వృద్ధుల ఆశ్రమానికని, మరోరోజు వికలాంగుల సేవా సదనానికని, మరోసారి బాలాజీ ఉపన్యాసానికని, పురాణ కాలక్షేపానికని చెబుతూ పలకరించి వెళ్తున్నదే కాని మళ్లీ వచ్చి ఆ కబుర్లన్నీ చెబుతూ గంటలకొద్దీ కూర్చోవడం కాని చేయటంలేదు. వసుమతికే కాదు, ఇంకెవరికీ ఇబ్బంది కల్గించడం లేదు కామాక్షమ్మగారు. ఆమె ప్రవర్తనకు అంతా ఆశ్చర్యపోయారు. ఇప్పుడు కామాక్షమ్మగారి కోసం ఫోన్ చేసి మరీ అపాయింట్మెంట్ తీసుకుంటున్నారు కొన్ని సంస్థలవారు.

పిన్నిగారిచ్చిన ముగింపేమిటో అర్థమై ఊపిరి పీల్చుకుంది వసుమతి. తను పిన్నిగారిలోని అలవాటుకు మార్పు తేవాలని ప్రయత్నించిందే కాని, ఆ మార్పు ఇంత ప్రయోజనకరంగా వస్తుందని ఊహించలేదు. అందుకే 'హితేన సహితం సాహిత్యం' అన్నారు. తృప్తిగా అనుకుంది వసుమతి.


ఆ వయసులో కూడా అంత సహాయ సహకారాలందిస్తున్న కామాక్షమ్మగారి ఓపికకు, మంచితనానికి సంతోషపడుతూ వృద్ధుల ఆశ్రమంలోని వారందరూ ఆమెను సన్మానిస్తుంటే తనూ వెళ్లింది వసుమతి. వాళ్లందరితో ఆనందాన్ని పంచుకుంటు నాలో ఇటువంటి ప్రేరణను ఉత్సాహాన్ని కల్గించింది నా కూతురు వసుమతి. వాస్తవానికి ఈ సన్మానం ఆమెకే. అని ప్రేక్షకురాలిగా ఉన్న వసుమతిని పిలిచి ఆమె మెల్లో ఉన్న దండను వసుమతి మెల్లో వేసింది. శాలువా కప్పింది కామాక్షమ్మగారు. ఊహించని ఆ సన్నివేశానికి, వసుమతి శరీరం గగుర్పొడిచింది.

చివరగా కామాక్షమ్మగారు జీవన సాఫల్యం సూత్రాలైన

"తమసోమా జ్యోతిర్గమయ
అసతోమా సద్గమయ
మృత్యోర్మా అమృతంగమయ" అని

భక్తిభావంతో పలుకుతుంటే తానూ పవిత్ర భావంతో ఉచ్చరించింది వసుమతి.

■





## ఈ హీరో హృదయరాణి ఈమే!

చాలాకాలం క్రితం చెట్టపట్టాలేసుకు తిరిగిన బాలీవుడ్ సూపర్ హీరో గోవింద, రాణీముఖర్జీ, గోవింద భార్య సునీత హడావుడికి హడలిపోయి కలుసుకోవటం మానేశారనేది పాత వార్త. కానీ, ఆ ప్రేమాయణం ఇంకా తాజాగానే వుందనేది ఇప్పటి వార్త. మునుపటిలా ఎక్కడ పడితే అక్కడ జనానికి కనిపించకపోయినా, కారేసుకుని రాణి ఇంటికెళ్లి, తొందరతొందరగా హలో చెప్పేసి, మళ్లీ అంత తొందరగానూ బయటికొచ్చేస్తున్నాట్ట గోవింద. ఓ సారి. అప్పుడు గోవింద ఫామిలీ ఫ్రెండొకావిడ, ఆవిడా అక్కడికి దగ్గర్లోనే వుంటుంది లెండి, చూసి, "ఇదేమిటి చీచీ, ఇక్కడున్నావు?" అనడిగిందట. దానికి గోవింద ఎంత మాత్రం తొణక్కుండా, "నీ కోసమే వచ్చాను. పద, సరదాగా అలా వెళ్లి రెస్టారెంట్‌లో కూర్చుందాం" అనేసి, ఆవిడ చెయ్యి పుచ్చుకుని మరీ లాక్కెళ్లాట్ట. రెస్టారెంటులో కాఫీ తాగించి, ఇంటి దాకా తీసుకెళ్లి దింపి, టాటా చెప్పి మరీ వెళ్లాట్ట. అలాగుండాలి సమయస్ఫూర్తి..!

ఎస్.